చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

గురువారం
హైదరాబాద్
27.02.2025

సంపుటి : 15 సంచిక: 170
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## ఛాంపియన్ ట్రోఫీ టీమిండియాదే

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. చివరి మ్యాచ్‌లో మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. కివీస్ కూడా సెమీ ఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆఖరి మ్యాచుల్లో ఎవరు గెలిస్తే వారిదే గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానం. ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శిస్తోన్న టీమిండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ అని భారత మాజీ క్రికెటర్ లాల్‌చంద్ రాజ్‌పుత్ వ్యాఖ్యానించాడు. ప్రత్యర్థి జట్టుపై దూకుడుతో ఆధిపత్యం ప్రదర్శిస్తోన్న భారత్‌ను చూస్తుంటే ముచ్చటేస్తోందని తెలిపాడు. భారత్‌ను చూస్తుంటే జాలిలేకుండా ఆడుతోన్న జట్టులా కనిపిస్తోందని, ప్రతి మ్యాచ్‌లోనూ ఆధిపత్యం ప్రదర్శించి ముందుకు దూసుకుపోతోందన్నారు. భారీ టోర్నీల్లో మెరుగైన ఆటతీరు ప్రదర్శించడం అభినందనీయమన్నారు.

# కేదార్ పార్ట్‌నర్ కేసీఆర్

## ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో అతను కీలక నిందితుడు

తన వ్యాపార భాగస్వామి మృతి చెందితే ఆయన ఎందుకు స్పందించట్లేదు?

కేదార్ మృతిపై అనుమానాలున్నయ్.. దుబాయ్‌లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరు?

కేదార్, న్యాయవాది సంజీవ్ రెడ్డి, లింగమూర్తి మరణాలపై విచారణ కోరట్లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

రాత్రిరాత్రికి ఎవరినీ అరెస్టు చేయబోం.. అది మా విధానం కాదు

కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటాం

నాకు పేరొస్తుందని కిషన్ రెడ్డి మెట్రో విస్తరణ కేబినెట్ రాకుండా అడ్డుకుంటున్నారు

సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ప్లాన్

ఢిల్లీలో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

హస్తినాలో మోదీతో భేటీ.. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి



**ఢిల్లీ:**

కేటీఆర్ వ్యాపార భాగస్వామి టాలీవుడ్ ప్రొడ్యూసర్ కేదార్, కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి, కేసు వాదించిన సంజీవ రెడ్డి అనుమానస్పద మృతులపై ఆయన ఎందుకు స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారని, ఆయన ర్యాడిసన్‌బ్లూ డ్రగ్స్ కేసులో కీలక నిందితుడని తెలిపారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు. ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, ఇటీవలి కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న మరణాలు అంశాలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. విచారణ కోరతారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని.. అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం. సమయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి రూ. 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయితే.. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

**బీజేపీ గెలుపు కోసం..**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం.. ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. 2014 నుంచి 2024 వరకు ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడూ ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎక్కడుందని ప్రశ్నించారు. పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు. అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు. ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. విదేశాల్లో ఉన్న వాళ్లను ఎవరు తీసుకొస్తారో తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రోను కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురాకుండా అడ్డుకున్నదే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందన్నారు సీఎం. తన వంతుగా చేయాల్సింది తాను చేశానని.. అవన్నీ తీసుకొచ్చి క్రెడిట్ వాళ్ల సొంతం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇది చేస్తే.. బహిరంగ సభ ఏర్పాటు చేసి వారికి సన్మానం కూడా చేస్తానని సీఎం ప్రకటించారు. కేంద్రానికి రాష్ట్రం నుంచి పన్నులు ఎంత కడుతున్నామో అంతే స్థాయిలో రాష్ట్రాలకు వాటా రావాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మెట్రో తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అని గుర్తు చేశారు సీఎం.

**ఎవరినీ అరెస్ట్ చేయం..**

ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు మానిటరింగ్ చేస్తోందన్నారు. సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచిస్తోందని ఆరోపించారు సీఎం. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారాయన. రాత్రికి రాత్రి తాము ఎవరినీ అరెస్ట్ చేయమని.. అది తమ విధానం కూడా కాదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోందన్నారు సీఎం. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించామన్న సీఎం రేవంత్.. తాము చేస్తున్న పనులకు ప్రచారం కల్పించుకోవడం లేదన్నారు. తన కేబినెట్‌లోని మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వారందరూ అనుభవజ్ఞులేనని పేర్కొన్నారు. వారి వారి శాఖలో సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో తన పాలన అద్భుతంగా ఉందన్నారు. ఎవరి ఫోన్లలో వారు ధైర్యంగా మాట్లాడుకునే స్వేచ్ఛ తాను కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.



## పోలింగ్‌కు సర్వం సిద్ధం

- నేడే ఎమ్మెల్సీ ఎన్నికల సమరం
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్
- రాష్ట్రంలో రెండు టీచర్, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నిక
- మార్చి 3న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్న ఈసీ

**చట్టం, హైదరాబాద్:**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్‌ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 15 జిల్లాల్లో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఏర్పాట్లు చేశారు. నేడు జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో కలెక్టర్ చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు.

**మొత్తం 733 పోలింగ్ కేంద్రాలు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని వెల్లడించారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు (గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘా తో పాటు కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రత్యేక సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

**పోటీలో అభ్యర్థులు..**

అయితే తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ (ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్) రెండు ఎమ్మెల్సీ స్థానాలు, అలాగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం (ఉపాధ్యాయ) ఎమ్మెల్సీ స్థానాల కోసం పోలింగ్ జరగనుంది. కరీంనగర్‌లో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మొత్తం 56 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఇందులో 15 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి, 19 మంది నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

- జనాభా ఆధారంగా డీలిమిటేషన్ తగదు
- పనితీరును పట్టించుకోకుండా నియోజకవర్గాల పునర్విభజనా?
- ఇది ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
- ఆ రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరు
- మాజీ మంత్రి కేటీఆర్ హాట్ కామెంట్స్
- తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యాఖ్యలకు ఆయన మద్దతు ప్రకటన



**చట్టం, హైదరాబాద్:**

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు.

**దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం..**

"1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్, బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ) కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. "తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి" అని కేటీఆర్ సూచించారు.



## రెండు రోజుల్లో రెస్క్యూ పూర్తి చేస్తాం

- వారు బతికున్నారన్న నమ్మకంతోనే ఆపరేషన్ వేగవంతం చేశాం
- రంగంలోకి ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్

**చట్టం, హైదరాబాద్:**

ప్రతిపక్షాలు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి దేశంలోనే టన్నెల్ అంశంలో అత్యున్నత నైపుణ్యం గల నిపుణులు ఉన్న ఆర్మీతో చర్చించామని చెప్పారు. బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశ సరిహద్దులో టన్నెల్ నిర్మించిన టీబీఎం నిపుణులను టన్నెల్ లోపలకు పంపి రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశామని అన్నారు. 200 మీటర్ల వరకు మట్టి, నీరు కలిసి.. బురద పేరుకుపోయిందని, దీని కారణంగా కొంతమేర ఆటంకం ఏర్పడింది వాస్తవమేనని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పూర్తి స్థాయిలో నీటిని తొడేసి టన్నెల్ బోరింగ్ మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో తీసివేయాలని చెప్పామన్నారు.

## హెల్త్‌కేర్ రంగాన్ని తీర్చిదిద్దుతాం

- ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానం
- పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు
- పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు, శాస్త్రవేత్తలు ముందుకు రావాలి
- 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం
- పారిశ్రామికవేత్తలందరి కృషి కారణంగానే ప్రగతి సాధిస్తున్నాం
- బయో ఏషియా-2025 సదస్సు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**చట్టం, హైదరాబాద్:**



హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 22వ ఎడిషన్ బయో ఆసియా2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు.

**మా టార్గెట్ అదే..**

'ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టిఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ 25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## గోదావరి నదిలో గల్లంతైన యువకుడు మృతి



**చట్టం రెంజల్ :** గోదావరి నదిలో స్నానం ఆచరించడానికి వచ్చిన వర్ధన్(23)అనే యువకుడు గోదావరి నదిలో మునిగి మృతి ఒడిలోకి చేరాడు. మృతుడితో పాటు వచ్చిన ఆయన స్నేహితుడు వర్ధన్ గోదావరి నదిలో మునిగిపోయినట్లు వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు.అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు వెతికారు.వర్ధన్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలతో గోదావరి నదిలో గాలించారు. గాలింపు చేసే క్రమంలో వర్ధన్ మృతదేహం లభ్యమయింది.మృగదేహాన్ని గజఈతగలు ఒడ్డుకు చేర్చారు. వర్ధన్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా తలపించారు.పోలీసులు శవపంచనామ నిర్వహించారు.మృతుడు తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వేలాల మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన రామగుండం సీపీ



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామి ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్బంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పీ వేయాలి. అదేవిదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది. చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక, జాగారం ఉండేవారు తప్పకుండా జాగ్రత్త గా ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయం లో ప్రజలు కూడా సహకరించాలని సిపి భక్తులకు ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారీకేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగింది అని తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


## నాళేశ్వర్ లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో మహాశివరాత్రి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు కుటుంబ సమేతంగా కోడెదూడలను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాళేశ్వర్ గ్రామంలో దాదాపు 600 సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసినటువంటి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో బుధవారం గ్రామ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేకం మరియు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ నాళేశ్వర్ గ్రామంలోని శ్రీ రాజారాజేశ్వరి ఆలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు కోడెదూడలను వదిలి మొక్కులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బుధవారం రోజు రాత్రి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రెండవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉప్పల రమేష్, మగ్గరి నవీన్, బాలాజీ లక్ష్మణ్, ముప్పటి సాయినాథ్, ఎర్రన, తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలకు అభివృద్ధి చేపట్టండి

- **భైంసా మాజీ కౌన్సిలర్ గంగాధర్ దగ్డే**



**చట్టం, భైంసా :** ప్రాచీన కట్టడాల్లో ఒకటి – మహాదేవ్ మందిరంఇది పురాణ బజార్, సిద్ధార్థ నగర్, భైంసా పట్టణంలో, చెరువు కట్ట పక్కన వెలసింది.నిర్మాణం బండారాయితో, అప్పటి ఇంజనీర్ల సహాయంతో, ఎటువంటి సిమెంట్, ఇసుక లేదా ఇనుప వంటి పదార్థాలను ఉపయోగించకుండానే ఈ మందిరాన్ని అందంగా నిర్మించారు.మహాశివరాత్రిప్రతి మహాశివరాత్రి నాడు, భక్తులు మారుమూల ప్రాంతాల నుండి వచ్చి తమ భక్తి, శ్రద్ధలతో దర్శనాన్ని చేసుకుని మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా ఇక్కడ బుద్ధ విహార్ కూడా ఉందని ఈ మందిరాన్ని చుట్టూ ప్రశాంత వాతావరణంలో, బుద్ధునికి సంబంధించిన బుద్ధ విహార్ (మందిరం) ను సిద్ధార్థ్ నగర్ వాసుల సహకారంతో నిర్మించారు. ప్రతి పుణ్ణము నాడు భగవాన్ బుద్ధుని యొక్క వందన సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.పరిశోధన

హైదరాబాద్ నుండి వచ్చిన పరిశోధకులు, బుద్ధుడి అవశేషాలు మరియు 1వ శతాబ్దంలోనాటి శాతవాహన కాలానికి చెందిన బుద్ధుని విగ్రహాలు వెలసినట్టు ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నారు.పరిసర వాతావరణం ఈ పరిసర ప్రాంతంలో ఒకప్పుడు ఋషులు, పండితులు నివసించినట్లు అనిపిస్తుంది. ఇదే ప్రదేశానికి ఆనుకొని ముస్లింలకు సంబంధించిన ప్రార్థనా స్థలం కూడా ఉంది. పవిత్ర రంజాన్ రోజున వారు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తారు. పచ్చదనంతో నిండిన ఈ ప్రదేశం ప్రకృతి రమణీయతకు, పరస్పర ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలుస్తోంది.కార్యక్రమాలు ఇక్కడ ప్రతి రోజూ ఉదయం, రాత్రి పూట వందన, పూజా కార్యక్రమాలతో పాటు, ఆధ్యాత్మికతతో పాటు పిల్లలకు మంచి సంస్కారం నేర్పించడానికి ఇదో ఉత్తమ ప్రదేశంగా మారింది.ఇటువంటి ప్రదేశాలను ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

## శివరాత్రి సందర్భంగా పులిహోర పంపిణీ



**చట్టం, లోకేశ్వరం :** మహా శివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా పొందినది గోదావరి తీరమున గల శివాలయం భక్తులు కొందరు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వస్తువులు ఒక పొద్దు పట్టిన వారికి మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పులిహోర భోజనం పంపిణీ. చేశారు. బుధవారం జాగరణ కోసం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫుడ్ బ్యాంక్ భైంసా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్మల్, మంజులపూర్ చుట్టుపక్కల గల నిరుపేదలకు యాచకుల కు దాదాపు 80 మందికి పులిహోర భోజనం తో ..అన్నదానం చేయడం జరిగింది అని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు


**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నేడు ఎమ్మెల్సీఎన్నికలు జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా లోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాల భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. మంగళ వారం ఉదయం ఎన్నికల భద్రతా ఏర్పాట్ల మీద జిల్లా పొలిస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అదికారులకు మరియు సిబ్బంది కి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. పోలింగ్ కి ముందు పోలింగ్ తర్వాత సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ . ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 46. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 12 పట్టభద్రులు, 04 ఉపాధ్యాయ మరియు రెండు ఒకే దగ్గర ఉన్నవి 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటికి గాను జిల్లాలో నుండి 224 పోలీస్ అధికారులు బుందుబస్ట్ కోసం నియమితులయ్యారు. పోలీస్ కేంద్రాల వద్ద BNSS ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు



తీసుకుంటాం అని హెచ్చరించారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నవీన్ కుమార్, సైదా రావు, ప్రేమ్ కుమార్, నైలు, గోపీనాథ్, ప్రవీణ్ కుమార్, మల్లేష్, కృష్ణ, ఆర్.ఐ లు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## శివపార్వతుల కళ్యాణం... కమనీయం...





- **"శివనామస్మరణతో" మారుమొగిన రామాలయ ప్రాంగణం**

**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వార్చన, మంత్రపుష్పము, హారతి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల జన సందోహంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందచేశారు. సాయంకాలం వేళ శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ అంబా ప్రసాద్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. లింగోద్భవ కాలంలో గోత్రనామాలతో రుద్రాభిషేకాలను నిర్వహించారు. శివ భక్తుల జాగరణ కోసం రామాలయం భక్త బృందంచే నిర్వహించిన భజన కార్యక్రమం "శివ నామస్మరణతో" శ్రీ కోదండ రామాలయం ప్రాంగణమంతా మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ శర్మ, సతీష్ శర్మ, శరత్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన చిన్నారుల నృత్యాలు...**

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో హిమాన్య నాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల కూచిపూడి, భరతనాట్యం, శివ పార్వతుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా అలరించాయి.

## కుంభమేళాలో చల్లా దంపతులు..



**చట్టం / పరకాల** మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ రాజ్ లోని గంగా, యమున,సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దంపతులు పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## రెంజల్ లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



**చట్టం రెంజల్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండల కేంద్రంలోని త్రిలింగేశ్వరాలయంలో బుధవారం వేడుకలను వైభవంగా నిర్వహించారు.భక్తులు తెల్లవారుజాము నుంచి ఆలయంలో అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు,గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకోవడంతో ఆలయం కిటకిటలాడింది.భక్తుల సౌకర్యం కొరకు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను చేశారు.కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన త్రిలింగేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద జాతర మహోత్సవం నిర్వహించడంతో సందడి నెలకొంది.పండగ వాతావరణం తలపించింది.రాత్రి 9 గంటలకు ప్రారంభమైన శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. గ్రామంలోని రామాలయం వద్ద నుంచి శివపార్వతుల విగ్రహమూర్తులను ఊరేగింపుగా త్రిలింగేశ్వరాలయం వద్దకు చేర్చారు.వేద మంత్రాల నడుమ శివపార్వతుల కళ్యాణం కొనసాగింది.అనంతరం రాత్రి 12 గంటల తర్వాత లింగోద్భవం అంటే శివుడి యొక్క పుట్టినరోజును భక్తులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.శివుని పుట్టినరోజు వేడుకలలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందారు.ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా త్రిలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను జరుపుకుంటున్నట్లు ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు.

**---- నేడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.**

మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజు అయినా గురువారం ఉదయం ఆలయ కమిటీ మరియు యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా ఆలయ కమిటీ వారు కోరారు.ఏర్పాట్లు చూసే యువకులు భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమిటీ సభ్యులు సూచించారు.

## షెడ్డు నిర్మాణం బైక్ ల కోసమా...!భక్తుల కోసమా..!!



**చట్టం బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలో ఏకైక చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం ఉండగా నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన తదితర పూజలు చేపడుతారు అంతకుముందు పుణ్య నది గోదావరిలో స్నానాలు ఆచరించి నది ఒడ్డున గల సురేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారుఈ నేపథ్యంలో నది వద్ద ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక కానీ అక్కడ కొందరు వ్యక్తులు బైక్లను తొలగించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందిఆలయ సమీపంలో ఉన్న మెట్ల దారిలో టూ విల్లర్ బైక్స్ షెడ్డు కింద పెట్టడంతో, భక్తులు ఎండ తీవ్రత ఉండడంతో, షెడ్డు కింద నిలుచుందామన్న కూర్చుందామన్న బైకులతో స్థలం లేకుండా ఉందని భక్తులు వాపోతున్నారు, ఈ విషయంపై బాసర ఎస్సై గణేష్ దృష్టికీ తీసుకెళ్లడం జరిగింది ఇలా షెడ్డు కింద ఉన్న బైకులకు ఫైన్ వేయాల్సిందిగా భక్తులు బాసర గ్రామస్తులు పలువురు కోరుతున్నారు, అలాగే ఈ విషయంపై ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో త్వరలోనే స్పందించిన బాసర ఆలయ ఏ ఈ ఓ సుదర్శన్ గౌడ్ బైకులు వెళ్లకుండా ప్రత్యేక ఇనుప చువ్వలతో అడ్డువేస్తామని, బాసర ఆలయ ఏ ఈ ఓ తెలపడం జరిగింది.

## ప్రచురణార్థం

26-02-2025

- **అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు వేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.***



ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- **పోలింగ్ బూత్లకు అధికారులకు బస్సు ఏర్పాట్లు**
- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్ష**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నేడు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల భాగంగా నిర్వహణ కోసం సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేసిన అనంతరం నిర్మల్ పట్టణంలో ఎన్టీఆర్ మినిస్టర్ సిబ్బందికి ప్రత్యేక బస్సులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సామాగ్రి తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు జరిగేటప్పుడు ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూడాలని ఏదైనా సమస్యలు వస్తే వెంటనే అధికారులకు ఇచ్చిన ఫోన్ నెంబర్ కు కాల్ చేసి అప్రమత్తంగా ఉండాలని ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు.


## బాలికల ఉన్నత పాఠశాలలో పెన్నుల పంపిణి

- **కోరుట్ల శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు**



**చట్టం న్యూస్ కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు ఈ వచ్చే నెల రోజుల సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని మీ ఉపాధ్యాయులకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, అదేవిధంగా ఉన్నత విద్యను అభ్యసించడానికి తొలిమెట్టు కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, ఎలాంటి సందేహాలున్న సంకోచించకుండా ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు విద్యాపారమైన సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థిని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ కృష్ణమోహన్ రావు, చౌల లక్ష్మినారాయణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, శ్రీనివాసులు కమిటీ సభ్యులు నీలి శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, మునిగాల శ్రీనివాస్, దుబాయ్ శ్రీనివాస్, వడ్నాల శ్రీనివాస్, వెలువయి శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చెన్నకేశవ ఆలయంలో మార్మోగిన శివనామ స్మరణ



**చట్టం, శంషాబాద్ ;** మహాశివరాత్రిని పురస్కరించుకొని శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ శ్రీ చెన్నకేశవ దేవాలయంలో మాజీ సర్పంచ్ పద్మావతి అనంతరెడ్డి, ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఆ మహా శివుడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్,మాజీ వార్డ్ మెంబర్ గౌతమ్ బాబు, జనార్ధన్, బాలరాజ్, సుధాకర్ రెడ్డి, యాదయ్య,వెంకటేష్, శివశంకర్,వీరయ్య, యాదయ్య, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చట్టం సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

CHATTAM NEWS

@ChattamTV

గురువారం
27.02.2025



# వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి

- ఆలయ అభివృద్ధికి కేసిఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం
- సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి
- రాజన్న సిరిసిల్ల అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది..
- చేనేత కార్మికుల కోసం కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారు
- వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మహాశివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ గారు ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, ఉపాధి లేక సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కు సర్వం సిద్ధం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో బుధవారం రోజు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను ఆర్డిఓ రాజా గౌడ్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని 29 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ సిబ్బందికి ఈరోజు వితరణ చేయడం జరిగిందన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లో 16 కాగా టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లో 13, ఆర్మూర్ మండల పరిధికి సంబంధించి గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్స్ నాలుగు టీచర్ పోలింగ్ స్టేషన్స్ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక ఎస్ఐ స్థాయి అధికారిని నలుగురు పోలీసులను బందోబస్తుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరగాలని కోరారు. అందుకు తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ తహశీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## కోకా దగ్ధం మూడు లక్షల ఆస్తి నష్టం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మల్లారెడ్డి చెరువు సమీపంలో గల దక్షిణామూర్తి, అనే వ్యక్తికి చెందిన కోకాను గుర్తు తెలియని వ్యక్తులు కోకాకు నిప్పంటించారు. దీంతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి యొక్క సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో బుధవారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజల సహకారంతో యజ్ఞ హోమాధి, కార్యక్రమాలు ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారికి జలాభిషేకం, పంచామృతాలతో అభిషేకం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల భక్తులు చుట్టుపక్కల గ్రామల ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకుని కోరికలు కోరుకొని, మొ తీర్చుకోవడం జరిగింది. శివరాత్రి జాగరణ సందర్భంగా గ్రామంలో ఉన్న భక్తులు నిలారం ఉన్నారు. శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా రేపు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా రుద్ర హోమం, కళ్యాణం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో గల నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా రుద్ర హోమం, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ హోమ, కళ్యాణ కార్యక్రమంలో పండితులు గోపికృష్ణ శర్మ, ఆధ్వర్యంలో సత్య శ్రీనివాస్, కలిగోట గంగాధర్ దంపతులచే క్రతువు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శివ మారుతి దేవస్థానానికి శివ (SP)ఔదార్య సేవ

- శివను అభినందించిన సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు
- (స్పెషల్ కరస్పాండెంట్)



**షాద్ నగర్,ఫిబ్రవరి,26:** షాద్నగర్ పట్టణంలోని ఆరవ వార్డ్ పరిధిలో గలసాయి బాబా కాలనీలోని శివ మారుతి దేవస్థానానికి భక్తుడు శివ రూ.33 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు. ఆలయంలో ప్రార్థనలు, భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఉపయోగపడే ఈ సౌండ్ సిస్టమ్ విరాళం దేవాలయ అభివృద్ధిలో ఓ ముఖ్యమైన భాగం అవుతుందని ఆలయ కమిటీ, మరియు సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ... "దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే, సాంస్కృతిక, ఆధ్యాత్మిక శోభ మరింత పెరుగుతుందని, శివ (ఎస్ పి) విరాళం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అని అన్నారు. శివ తండ్రిగారైన కీ.శే. పట్వారి నర్సింలు నిర్మించిన దేవాలయం అభివృద్ధికి శివ ఔదార్యం చాలా గొప్పదని వెంకన్న బాబు కొనియాడారు.

**"దేవాలయానికి సేవ చేయడం నా అదృష్టం" – శివ (SP)**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** సౌండ్ సిస్టమ్ అందజేసిన శివ మాట్లాడుతూ... "దేవాలయానికి ఏదైనా సహాయం చేయడం అంటే భగవంతుని ఆశీస్సులు పొందినట్లే. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. భక్తులకు మంచి అనుభూతి కలిగేలా ఆలయం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి రామకృష్ణ యాదవ్, కోశాధికారి బ్యాంకు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు కోర్ట్ మాధవరెడ్డి, న్యాయ సలహాదారుడు బెన్నూరి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జయ శ్రీనివాసులు, మంగ శంకర్, మల్లికార్జున్ ఆలయ అర్చకులు రమా మహేశ్వర్, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులు శివకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత పెరిగి, ఆలయ అభివృద్ధి త్వరితగతిన జరగాలని ఆకాంక్షించారు.

## ఓనిలో శనగ సంచులు దొంగతనం

- 15 క్వింటాళ్ల శనగల ఆపహరణ



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని ఓని గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు దాదాపు 15 బస్తాల సంచులు అనగా 11 క్వింటాళ్ల మేర శనగలు గుర్తు తెలియని దుండగులు అపొరించినట్లు యజమాని కలేవర్ విట్టల్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు ఎకరాలలో వేసిన శనగ పంట మొత్తం 90 సంచులు కాగా గ్రామ సమీపాన ఓని కిర్గుల్ రహదారి పక్కన తమ సొంత పొలంలో పండిన పంటలను నిల్వ చేసుకుంటారు అదే విధంగా శనగల సంచులను కూడా అక్కడే ఉంచడంతో గుర్తుతెలియని దుండగులు 15 శనగ సంచులు తీసుకెళ్లడం అష్యరానికి గురి చేసింది కొంతమేరకు సెనగలు రాలిపోవడంతో దాదాపు 20 సంచులు వరకు అపహరించినట్లు వారు తెలిపారు 15 క్వింటాళ్ల లక్ష రూపాయల పంట నష్టపరిహారం జరిగిందని వెంటనే దుండగులను పట్టుకోవాలని యజమాని కాలేవారు పెట్టరు పోలీసులకు వేడుకున్నారు శనగలు అపొరించినట్లు గుర్తుతెలియని దొంగలు వారు తెలిపారు ఈ సందర్భంగా బాసర ఎస్సై గణేష్ ను ఫిర్యాదు చేయగా ఎంతటి వారైనా సరే దొంగలను పట్టుకుంటామని యజమాని రైతు కాలే వారు విట్టల్ కు తెలిపారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు క్షుణ్ణంగా చేస్తున్నట్లు బాసర ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నేపథ్యంలో భారతదేశానికి వెన్నుముక్కగా నిలుస్తున్న రైతే రాజు అనే చందగా ఆనంగాళ్లు కష్టపడే రైతు వాన చెలి ఎండనక నిత్యం కష్టపడే రైతుకు చేతికి వచ్చిన పంట అమ్ముదమని ప్రొద్దున తీసుకెళ్తామని సరికి ఈ ఘటన చూసి కన్నీరు మున్నీరు కావడంతో గ్రామస్తులు అందరు చూసి వాపోయారు ఇలాంటి ఘటనలు పునర్వృతం కాకుండా పోలీసు బృందం ప్రతిరోజు టికెటింగ్ చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు ఇదంతా చిన్న చిన్న దొంగలు కావచ్చని భావిస్తున్నారు ఎవరైతే ఏమి ఏ పంట నైన రైతు కష్టపడి పండించిన పంటను పారేసేనట్టుగా కావడంతో రైతు ఇంటి యజమానియులు విగ్రహానికి గురయ్యారు దీనితో మండలంలోని ప్రతి గ్రామంలో గస్తీ నిర్వహించాలని పోలీసు టికెటింగ్ కూడా నిర్వహిస్తామని బాసర ఎస్సై గణేష్ పేర్కొన్నారు.


## నాగలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో గల నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, దంపతులు విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా పూలమాలలతో సన్మానించారు. వేద పండితుల ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్. మాజీ కౌన్సిలర్ సాయి, అంబికా రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన సిద్ధుల గుట్ట





**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎంతో పవిత్రమైన ప్రసిద్ధమైన పుణ్య క్షేత్రం శ్రీ నవనాథ సిద్దులగుట్ట పైన బుధవారం రోజు మహా శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా ఆర్మూర్ పట్టణ మరియు నిజామాబాద్ జిల్లాతో పాటు అనేక జిల్లాల నుండి తెలంగాణ చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపు ఒక లక్షకు పైగా భక్తులు ఉదయం ఒకటి గంటల నుండి విచ్చేసి స్వామివారికి పంచామృతాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కుటుంబ సమేతంగా విచ్చేసి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిలగుట్ట ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేని పట్టు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, విచ్చేశారు వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరు శివాలయంలో అభిషేకం నిర్వహించి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులు పట్టు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. భక్తులందరూ విచ్చేసి ఆ నవనాథ సిద్దేశ్వరుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పలుచోట్ల చల్లటి మంచినీళ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ నుండి రక్షణగా సీలింగ్ టెంట్లను వేయించారు. మరునాడు ఉపవాస దీక్ష ఉదయం 8 గంటల నుండి స్వామివారి అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు, మిత్రులందరూ విచ్చేసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు అందుకుంటారని కోరారు.

## రాజన్నను దర్శించుకున్న బండి సంజయ్



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** మహాశివరాత్రి శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ దేశవ్యాప్తంగా రాజన్న ఆశీస్సులు ఉండాలని భగవంతుని చేతులెత్తి నమస్కరించారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు మా పైన ఉంటేనే ఈరోజు నేను ఎంపీగా గెలిచాను కాబట్టి భగవంతుని ఆశీస్సులు ఎల్లకాలం మాపైన ప్రజలందరి పైన ఉండాలని కోరుకుంటున్నాం మరియు ఆయన వెంట భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వేములవాడ రూరల్ మాజీ ఎంపీ

## రాజన్నకు పట్టు వస్త్రాల సమర్పణ



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రములను రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమర్పించారు. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారందరూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు.

## పీఎం ఇంటర్న్ షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము రెండవ దశ ప్రారంభమైందని, ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయని 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని తెలిపా ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారని ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకుంటారని అన్నారు. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయని అన్నారు ఇంటర్న్ షిప్ పథకానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలని కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు తెలిపారు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లమా డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు. pminternship,mca.gov.in పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు తమ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్ షిప్లను ఎంచుకోవాలన్నారు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించవలసిందిగా కలెక్టర్ సూచించారు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అందరం కలిసి, ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయం చేద్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఏదేని సమాచారం కోసం 1800 116090 (టోల్‌ఫ్రీ) ని సంప్రదించండి లేదా pminternship.mca.gov.in ని సందర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చనీ తెలిపారు.

## ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**చట్టం, మెదక్ ప్రతినిధి:** శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఇంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ నాగరాజ లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలోని శ్రీ నాగరాజ లింగేశ్వర ఆలయంలో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా నాగదేవత పడిగె మరియు అభిషేక కలశాన్ని గ్రామ పెద్దలు,మజీ సర్పంచ్ అబ్బగోని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నేడు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ గ్రామాల భక్తులు శివాలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.గురువారం భక్తులు ఆలయం వద్దకు భారీ సంఖ్యలో వచ్చి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు.ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య గౌడ్,లచ్చావార్ రఘునాథ్,బోర్గం మజీ సర్పంచ్ సాయరెడ్డి,గోపికృష్ణ,ప్రశాంత్,రజుగౌడ్,మిసాల గణేష్, నాగనాథ్,ఆలయ పుజారి మన్మధ స్వామి,ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ



**చట్టం, జహీరాబాద్:** జహీరాబాద్ లో బుధవారం మహాశివరాత్రి పర్వదిన శుభసందర్భంగా శ్రీ కేతకీ సంగమేశ్వర, కైలాసగిరి శివాలయం, అదేవిధంగా సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ యంపి బిజెపి నాయకులు బిబి పాటిల్ స్వామి వారిని దర్శించుకుని భక్తులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారందరూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు బిబి పాటిల్ ని సన్మానించడం జరిగింది.వారితో పాటు జిల్లా నాయకులు మల్లికార్జున్ పాటిల్, అరుణ్ , అదేవిధంగా బిజెపి పట్టణం అధ్యక్షులు పూల సంతోష్, రమేష్ రెడ్డి, నరేష్ పాటిల్, నిఖిల్ యాదవ్, చందు, సంతోష్ పాలికంర్, తదితరులు ఉన్నారు.


# ఇమ్రాన్ ఖాన్ వల్లే పాక్ ఓటమి

- మీ అధ్వర్యంలో మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలే కారణం
- పాక్‌కు సరికాని ఆసిస్ హైబ్రిడ్ మోడల్‌ను ప్రవేశపెట్టారు
- మాజీ ప్రధానిపై పీసీబీ మాజీ ఛైర్మన్ తీవ్ర విమర్శలు




**చట్టం స్పోర్ట్స్:** డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోర పరాభవం ఎదురైన సంగతి తెలిసిందే. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సెమీస్‌కు దూరమైన ఆ జట్టుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పాక్‌కు వన్డే వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్‌పై విమర్శలు గుప్పించాడు. ఇమ్రాన్ వల్లే పాకిస్థాన్ క్రికెట్ పతనమైందని వ్యాఖ్యానించాడు. 'పాక్ జట్టు ప్రదర్శనపై దేశంలోని క్రికెట్ అభిమానుల ఆగ్రహం సరైందే. పాక్ క్రికెట్ పతనమైందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఒకప్పుడు ప్రపంచంలోనే నంబర్ వన్ జట్టు. 1990, 1996ల్లో వన్డేల్లోనే అగ్రస్థానం. 2016లో టెస్టుల్లో టాప్ ర్యాంక్, 2018లో టీ20ల్లో తొలి స్థానం సాధించిన జట్టు. 1992లో వరల్డ్ కప్, 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన టీమ్ ఇప్పుడు జింబాబ్వేతో ఎలా సమానం అవుతుంది? పాక్ క్రికెట్ పతనం 2019 నుంచే మొదలైంది. ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలో కొత్త మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలే దీనికి కారణం. దేశవాళీ క్రికెట్‌ను సమూలంగా మార్చేశారు. దశాబ్దాలుగా అత్యుత్తమ క్రికెటర్లను అందిస్తోన్న డొమెస్టిక్‌ను నిర్లక్ష్యం చేశారు. పాక్‌కు సరికాని ఆసిస్ హైబ్రిడ్ మోడల్‌ను ప్రవేశపెట్టారు. రాజకీయాలు ఎక్కువైపోయాయి. దీంతో పీసీబీ విధానాలు దారితప్పాయి. విదేశీ కోచ్‌లను ఎంపిక చేయడం, ఇష్టమైన వారిని సెలక్టర్లుగా నామినేట్ చేయడం, మేనేజ్‌మెంట్‌లోకి పాతవారిని తీసుకోవడం.. ఇలా ఎన్నో జరిగాయి. జట్టులోని సహచరులతో కెప్టెన్‌కు పడకపోవడం, గ్రూప్‌లు తయారుకావడం.. వీటన్నింటిని మేనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడంతో ఇప్పుడే దారుణమైన ఫలితాలను చూడాల్సివస్తోంది' అని సేథి వెల్లడించాడు.

## తెలంగాణపై శంకరుడి కరుణాకటాక్షాలు ఉండాలి: కేసీఆర్



**చట్టం ;**రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు.పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

## శ్రీశైలంలో అపశ్రుతి.. పాతాళగంగలో పుణ్యస్నానానికి వచ్చి తండ్రి, కుమారుడు మృతి



**చట్టం శ్రీశైలం:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. పాతాళగంగ పుణ్యస్నానానికి వచ్చిన తండ్రి, కుమారుడు మృతిచెందారు. శివదీక్ష విరమణకు వచ్చిన ఓ కుటుంబం తెలంగాణ పరిధిలోని లింగాలగట్టు పాతాళగంగ వద్ద స్నానం చేయడానికి నదిలోకి వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు అందులో మునగడంతో తండ్రి, కుమారులు మరణించారు. దీంతో గమనించిన స్థానికులు మృతదేహాలను వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు




**చట్టం తిరుపతి :** తిరుపతిలోని కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రిపర్వదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువ పందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకే సర్వదర్శనం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో కపిలేశ్వరస్వామివారిని, కామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.వేడుకగా భోగితేరు ఊరేగింపుబ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.27న శివపార్వతుల కల్యాణంశ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన గురువారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు కల్యాణోత్సవం నిర్వహణ జరుగుతుందని అర్చకులు వివరించారు.

## గోదావరి స్నానానికి వెళ్లి ఐదుగురు మృతి.. మహాశివరాత్రి వేళ విషాదం




**చట్టం;** మహాశివరాత్రి వేళ గోదావరి స్నానానికి వెళ్లి గల్లంతైన యువకుల కథ విషాదాంతమైంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు సమీపంలోని తాళ్లపూడి మండలం తాడిపూడి వద్ద గోదావరి నదిలో మునిగి ఐదుగురు దుర్మరణం చెందారు. వారిని రక్షించేందుకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది.. యువకుల మృతదేహాలను వెలికితీయడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. తాడిపూడికి చెందిన 11 మంది యువకులు కొవ్వూరు, తాళ్లపూడి, రాజమండ్రిలో ఇంటర్, డిగ్రీ చదువుతున్నారు. మహాశివరాత్రి కావడంతో బుధవారం ఉదయం ఆ యువకులు గోదావరి నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఆ నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో ఒకరు నీటిలో మునిగిపోయారు. స్నేహితుడిని రక్షించే క్రమంలో ఇంకొకరు.. అలా ఒకరినొకరు రక్షించుకునే క్రమంలో ఐదుగురు గల్లంతయ్యారు. యువకులు గల్లంతైన విషయం తెలియగానే పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. గజఈతగాళ్ల సాయంతో నదిలో వెతికించారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఇతర సహాయ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కానీ లాభం లేకపోయింది. నీటిలో గల్లంతైన ఐదుగురిలో ఒక్కరిని కూడా ప్రాణాలతో కాపాడలేకపోయారు. గంటల తరబడి శ్రమించి వారి మృతదేహాలను మాత్రమే బయటకు తీసుకురాగలిగారు.మృతులను తిరుమల శెట్టి పవన్(17), పడాల దుర్గాప్రసాద్(19), అనిసెట్టి పవన్(19), గర్రె అకాశ్(19), పడాల సాయి కృష్ణ (19)గా గుర్తించారు. మహాశివరాత్రి వేళ ఐదుగురు యువకులు మరణించడంతో తాడిపూడి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హైదరాబాద్‌లో పోసాని కృష్ణమురళి అరెస్ట్.. ఏపీకి తరలింపు



**చట్టం హైదరాబాద్ :** రాయదుర్గం మైహోమ్ భుజాలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. టాలీవుడ్ డైరెక్టర్, నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇప్పటికే పోసానిపై ఆంధ్రప్రదేశ్‌లో పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో పోసాని కృష్ణమురళిని అరెస్టు చేసి ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారు. పోసాని అరెస్టుపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ఏపీ పోలీసుల తీరు బాగోలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## షాదీ డాట్ కామ్‌లో పెళ్లి ప్రతిపాదన.. యువతితో పరిచయం చేసుకుని డబ్బులు కాజేసిన వరుడు




**చట్టం బంజారాహిల్స్ :** మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో పెళ్లి ప్రతిపాదనతో వచ్చిన ఓ వ్యక్తి తమ బ్యాంకు ఖాతాలు సీజ్ అయ్యాయంటూ పెళ్లి కూతురిని నమ్మించి రూ.10లక్షలు కాజేయడంతో పాటు ఫోటోలు మార్ఫింగ్ చేసి పరువు తీస్తానంటూ బెదిరింపులకు గురిచేస్తున్న ఘటన జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 78లో నివాసం ఉంటున్న యువతి(31) గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తుంటారు. ఇటీవల పెళ్లి సంబంధాల కోసం షాదీ డాట్ కామ్‌లో ప్రకటన ఇవ్వగా నిర్వాహకులు హర్ష చెరుకూరి అనే యువకుడికి చెందిన వివరాలను నిర్వాహకులు అందజేశారు. యువతి నెంబర్‌ను హర్షకు ఇచ్చారు. దీంతో గత నెల 30 నుంచి వారిద్దరూ వాట్సాప్ చాటింగ్ ద్వారా మాట్లాడుకుంటున్నారు. తన తల్లి డా.లక్ష్మీ హరిత చికాగోలోని నార్త్ వెస్టర్న్ ఆస్పత్రిలో వైద్యురాలిగా పని చేస్తుంటుందని హర్ష నమ్మించాడు. తమకు పెద్ద ఎత్తున వ్యాపారాలు ఉన్నాయని, ఇటీవల ఐటీ శాఖ దాడులతో బ్యాంక్ అకౌంట్స్ సీజ్ అయ్యాయని చెప్పాడు. త్వరలోనే తల్లి ఇండియాకు వచ్చి పెళ్లి గురించి ఫైనల్ చేస్తుందని చెప్పిన హర్ష మాటలు పూర్తిగా నమ్మిన యువతి అతడితో మరింత సన్నిహితంగా మాట్లాడడం ప్రారంభించింది.ఈ క్రమంలో తనకు చెందిన కొన్ని ఫోటోలు అతడికి పంపించింది. కాగా ఇటీవల యువతికి ఫోన్ చేసిన హర్ష తనకు అర్జెంట్‌గా కొంత డబ్బు కావాలని, తమ అకౌంట్స్ సీజ్ కావడంతో పాటు పాన్ కార్డును ఐటీ అధికారులు తీసుకువెళ్లారని నమ్మించాడు. దీంతో అతడు సూచించిన నెంబర్లకు పలు దఫాలుగా రూ.10.94లక్షలను యువతి పంపించింది. త్వరలోనే డబ్బులు పంపిస్తానని, ఫిబ్రవరి 21న తల్లి అమెరికా నుంచి వచ్చాక నిశ్చితార్థం ఉంటుందని హర్ష చెప్పాడు. కాగా ఈ నెల 21న తల్లి వస్తుందని చెప్పిన హర్ష ముఖం చాటేయడంతో అనుమానం వచ్చిన యువతి తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరింది. దీంతో తీవ్ర పదజాలంతో దూషించిన హర్ష అంతుచూస్తానంటూ బెదిరింపులకు దిగాడు.అంతటితో ఆగకుండా తన వద్దనున్న యువతి ఫోటోలను మార్ఫింగ్ చేసి నగ్న వీడియోలు, ఫోటోలు తయారు చేయించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయిస్తానంటూ బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. తనకు రూ.10లక్షలు ఇస్తే ఫోటోలు డిలీట్ చేస్తానని లేకుంటే మార్ఫింగ్ ఫోటోలతో జీవితం నాశనం చేస్తానంటూ బెదిరించాడు. దీంతో ఆందోళనకు గురయిన యువతి జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పారు. షాదీ డాట్ కామ్ ప్రతినిధులకు ఫిర్యాదు చేసి వాకబు చేయగా అక్కడ కూడా తప్పుడు వివరాలు ఇచ్చినట్లు తేలింది. దీంతో ఈ మేరకు బాధితురాలు బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా హర్ష చెరుకూరి అనే వ్యక్తిపై బీఎన్ఎస్ 79, 351(2), 319(2), 318(4)తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మంత్రాల నెపంతో వృద్ధురాలి హత్య.. ఆపై బంగారు, వెండి ఆభరణాలు దొంగిలింత



**చట్టం చిట్యాల :** మంత్రాల నెపంతో వృద్ధురాలిని హత్య చేసిన ఘటన టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బుధవారం చిట్యాల సర్కిల్ కార్యాలయంలో సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సంపత్ రావు మాట్లాడారు. డీఎస్పీ కథనం మేరకు.. టేకుమట్ల మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన సొరపాక వీరమ్మ(70) ఈనెల 19న చింతపండు అమ్ముకుంటూ పక్క గ్రామమైన గర్మిళ్లపల్లికి వెళ్లి అదృశ్యమైంది. తెల్లవారి తన కుమారులు ఇట్టి విషయాన్ని గుర్తించి వారి బంధువుల ఇల్లు, చుట్టుపక్కల ప్రాంతాలను వెతకగా ఆమె ఆచూకీ లభ్యం కాలేదన్నారు. కాగా ఈనెల 23న బోయినపల్లి, గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్న పసిక మనమ్మకు చెందిన వ్యవసాయ బావిలో నుండి వెలువడిన దుర్గంధ వాసనను గమనించిన బాటసారి బొయిని సంపత్ బావి దగ్గరకు వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని శవం నీటిపై తెలియాడుతూ కనబడినట్లు చెప్పారు. దీంతో తాను గ్రామస్తులకు సమాచారం అందించగా గ్రామస్తులు వచ్చి అట్టి శవాన్ని బయటకు తీసి పరిశీలించగా అట్టి శవం సొరపక వీరమ్మదిగా గుర్తించినట్లు చెప్పారు. అట్టి మహిళను గుర్తు తెలియని వ్యక్తులు చంపి చేతులు వెనుకకు తాడుతో కట్టి గోనె సంచిలో కుక్కి బావిలో వేసినట్లుగా కుటుంబ సభ్యులు టేకుమట్ల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని పోలీసు దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా గర్మిళ్ళపల్లిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, ఇతర టెక్నికల్ సాక్షాలు ద్వారా కొంతమంది అనుమానితుల్ని విచారణ చేస్తుండగా బోయినపల్లి గ్రామానికి చెందిన బోయిన మల్లయ్య ఏ1గా, పుట్టకొక్కుల శ్రీనివాస్ ను ఏ2గా, గర్మిమిళ్ళపల్లికి చెందిన మద్దెల సిద్దును ఏ3లుగా పోలీస్ స్టేషన్ నందు లొంగిపోయినట్లు వెల్లడించారు.వృద్ధురాలు వీరమ్మ హత్యకు కారణం ఇదే..బోయిని మల్లయ్య చిన్న కూతురుకి అనారోగ్యం కారణంగా ఎన్ని హాస్పిటల్స్ తిరిగిన నయం కాకపోవడంతో తన ఇంటికి సమీపంలో నివాసముంటున్న సోరపాక వీరమ్మ మంత్రాలు చేస్తుందనే అనుమానం పెంచుకున్నాడు. దాంతో ఆమెను చంపితే తన కూతురు ఆరోగ్యం బాగుపడుతుందని నమ్మిన మల్లయ్య తన బంధువైన పుట్టకొక్కుల శ్రీనివాస్ అలియాస్ కిట్టు, కిట్టు స్నేహితుడైన మద్దెల సిద్ధుల సహాయం కోరగా వారు అందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. దాదాపు రెండు నెలల నుండి వీరమ్మ కదలికలను గమనిస్తూ ఈనెల 19న సాయంత్రం వీరమ్మ ఒంటరిగా గర్మిళ్లపల్లి వైపు వెళ్లడం చూసి ఇదే సరైన సమయం అని భావించి మల్లయ్య, కిట్టు ఇద్దరు కూడా సిద్దు బైక్ మీద వెళ్లి గర్మిళ్ళపల్లి సెంటర్ నుండి తిరిగి వస్తున్న వీరమ్మని వెంబడించి పసిక మనమ్మ వ్యవసాయ బావి వద్దకు రాగానే చుట్టుపక్కల ఎవరూ లేనిది గమనించి ఇద్దరు కలిసి వృద్ధురాలిని చెట్లపొదల్లోకి తీసుకెళ్లారు.మల్లయ్య గొంతు నులమగా కిట్టు రెండు కాళ్లు చేతుల్ని పట్టుకున్నట్లు తెలిపారు. వృద్ధురాలు మృతి చెందిన తర్వాత ఆమె శరీరం పైన ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసు, 30 తులాల వెండి కడియాలు తీసుకొని సిద్దు ద్వారా గోనెసంచి, తాడు తెప్పించుకొని వీరమ్మ చేతులు కట్టేసి గోనెసంచిలో కుక్కి ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని బావిలో వేసి వెళ్లిపోయినామని నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు. దీంతో బుధవారం నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు డిఎస్పి పేర్కొన్నారు.ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దని, దీనికి అపనమ్మకమే బలమైన కారణమని, ఆరోగ్య సమస్యలు అనేవి వారు నివసించే పరిసరాలు, వాతావరణ మార్పు, జన్యు సంబంధమైన కారణాలతో వస్తాయని ఆయన పేర్కొన్నారు.

## భక్త జనకోటికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు




**చట్టం ;** తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## కీసరగుట్టకు పోటెత్తిన భక్తులు.. శివనామస్మరణతో దద్దరిల్లిన పుణ్యక్షేత్రం



**చట్టం కీసర, :** భక్తుల శివనామస్మరణతో కీసర గుట్ట పరిసర ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. బుధవారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు చేరుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు కీసరగుట్టలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించుకున్నారు. శివలింగాల చట్టూ భారీగా భక్తులు చేరుకొని వాటికి తేనే, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. క్యూలైన్లన్ని భక్తులతో క్రిక్కిరిసిపోయాయి.జాతరకు వచ్చిన భక్తులకు చేసిన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ముఖ్యఅతిథులు కూడా విచ్చేసి స్వామివారిని దర్శించుకొని వెళ్లారు. రూ.500 టిక్కెట్ తీసుకొని గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డ దర్శనం కాకపోవడంతో రోడ్డు బైటాయించి భక్తులు నిరసనకు దిగారు. కీసరగుట్ట పరిసర ప్రాంతమంతా భక్తులతో ఒక్కసారిగా కిటకిటలాడిపోయింది. తెల్లవారుజాము నుంచే స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా రాచకొండ సీపీ సుధీర్‌బాబు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య సీసీ కెమెరాల నిఘా నీడలో కీసరగుట్ట జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.స్వామి సేవలో మాజీ ఎంపీ సంతోష్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కీసరగుట్ట మహాశివరాత్రి పర్వదినం కావడంతో తెల్లవారుజామునే మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటేల రాజేందర్, బీజేపీ సీనియర్ నేత డాక్టర్ లక్ష్మణ్, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్‌లతో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు గర్భాలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ కీసరగుట్ట మీద మొక్కలు నాటారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి గ్యాంగ్ అరెస్ట్.. 41 కిలోల గంజాయి స్వాధీనం



**చట్టం వెంగళరావునగర్:** అంతర్ రాష్ట్ర గంజాయి గ్యాంగ్‌ను పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ జి శ్రీనివాస్ కథనం ప్రకారం ఒడిశా రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా గంజాయి సరఫరాపై పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం రాత్రి వెంగళరావు నగర్ నలంద కళాశాల సమీపంలోని బహిరంగ ప్రదేశంలో గుట్టుగా గంజాయిని విక్రయిస్తుండగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఒడిశా రాష్ట్రం కోరాపుట్‌కు చెందిన గంజాయి సరఫరాదారుడు, అంతర్ రాష్ట్ర నిందితుడు బాలా హంతల్(24), కూకట్‌పల్లికి చెందిన బుర్రా శ్రీనివాసులు అలియాస్ వాసు(24), కూకట్‌పల్లికి చెందిన పెడ్లర్ గోనుగుంట అభిషేక్ (21)లను అరెస్ట్ చేసి.. వారి నుంచి భారీగా 41 కిలోల గంజాయి, రూ.40 వేలు నగదు, ప్యాకింగ్ మెటీరియల్, డ్యూక్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ దందాలో ఇంకా మరెవరి ప్రమేయం ఉందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. చట్ట విరుద్ధంగా జరిగే అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి కఠినంగా వ్యవహరిస్తామని మధురానగర్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు.

## 9వ తరగతి విద్యార్థినిపై వృద్ధుడు లైంగిక దాడి..



**చట్టం హిమాయత్ నగర్, ఫిబ్రవరి26 :** ఓ మైనర్ బాలికను మభ్యపెట్టి వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన బుధవారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నారాయణగూడ, కాచిగూడ చౌరస్తాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే 60 ఏళ్ల వృద్ధుడు, అతని ఇంటి సమీపంలో ఉన్న 9వ తరగతి చదివే బాలిక(14)పై కన్నేశాడు. ఆ బాలికకు మాయమాటలు చెప్పి అపార్ట్‌మెంట్‌లోకి పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు.బాలిక భయాందోళనలతో ఉండటాన్ని కుటుంబ సభ్యులు గమనించి ఆరా తీయగా జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో బాలిక కుటుంబ సభ్యులు నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికపై లైంగికదాడికి పాల్పడిన వృద్ధుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాలికను భరోసా సెంటర్‌కు పంపించి, స్టేట్‌మెంట్ ను రికార్డు చేయించారు. ఈ కేసులో రాజీ ప్రయత్నాలు సాగుతున్నట్లు సమాచారం. ఈ కేసును ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు.. భద్రాచలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు



**చట్టం హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. రాత్రి వేళలో చల్లటి గాలులు వీస్తున్నప్పటికీ.. ఉదయం 9 గంటల తర్వాత ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో గాలిలో తేమ తగ్గడంతో ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 35 నుంచి 38 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బుధవారం భద్రాచలం జిల్లా భద్రాచలంలో అత్యధికంగా 38.3 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే విధంగా మంచిర్యాల జిల్లా ఖాసీపేటలో, ములుగు జిల్లా గోవిందరావుపేట, నిజామాబాద్ జిల్లా మంచిప్పలో 38.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో ఎలాంటి హీట్ వేవ్స్ వచ్చే అవకాశం లేదని, ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 33 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర, తూర్పు జిల్లాల్లో 35 నుంచి 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయని, ఉదయం సమయంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా ఛైర్మన్

- ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు



**చట్టం / పరకాల ;** మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాల లోని ప్రముఖ శైవక్షేత్రాలైన చారిత్రాత్మక వెయ్యి స్థంభముల దేవాలయం, హనుమకొండలోని సిద్ధేశ్వర ఆలయం, మడికొండలో దక్షిణ కాశీగా పేరొందిన మెట్టుగుట్ట శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం, పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం, ఆత్మకూరు లోని పంచకూట శివాలయం, సంగెంలోని సంఘామేశ్వర స్వామి దేవాలయం, కుంటపల్లి రామలింగేశ్వర దేవాలయాన్ని, చింతలపల్లి మరియు కాట్రపెల్లి శివాలయాలను ఈరోజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, పూజారులు స్వాగతం పలికారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పబ్బ మహేష్ గుప్త...

- 5 వేల రూపాయలతో పాటు నిత్యావసర సరుకులు అందజేత.
- లింగోజీగూడ నిరాశ్రయులను ఆదుకున్న మహేష్ గుప్త.



**చట్టం న్యూస్ శివ్వంపేట :** గత నాలుగు రోజుల క్రితం మండలంలోని లింగోజీగూడ గ్రామంలో అగ్ని ప్రమాదంలో మాల ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడంతో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త బుధవారం తన స్వంతంగా 5 వేల రూపాయలతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేసి గుడిసె కాలిపోయి నిలువ నీడ లేకుండా రోడ్డున పడిన లింగోజీగూడ నిరాశ్రయులకు అండగా నిలిచారు. ఈసందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తానని ఆయన అన్నారు. ప్రమాద విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన దాత పబ్బ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగ్యారి యాదగిరి, ఎర్రోళ్ల కుమార్, శేఖర్, కంటాల సందీప్ అన్నారు.

## అంగరంగ వైభవంగా పబ్బ మహేష్ గుప్తా జన్మదిన వేడుకలు

- పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహేష్ గుప్త



చట్టం న్యూస్ శివ్వంపేట : మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్త జన్మదిన వేడుకలు బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి. పబ్బా మహేష్ గుప్తా మాజీ ప్రజాప్రతినిది,కావడమే కాకుండా ప్రముఖ సేవా సంకల్పం గల వ్యక్తి కావడంతో వివిధ ప్రాంతాల నుండే, కాకుండా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి వందలాదిగా జనం తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి నుండి ఆయన అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తన స్వగృహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. శివరాత్రి రోజు మహేష్ గుప్త జన్మదిన కావడంతో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. రవి, గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, ఆధ్వర్యంలో సభ్యులు మహేష్‌గుప్తాను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి, నాయకులు బాసంపల్లి రామా గౌడ్, ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, పోచ గౌడ్, వంజరి కొండల్, ఖదీర్, త్రినేష్ గౌడ్, ముద్ద గళ్ళ రాజు, మీయ్యడి సింహం, దొడ్లే అశోక్, వజ్జ హరి, పంబల సంతోష్,లతోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం మహేష్‌గుప్తా అభిమాని పత్రాల త్రినేష్ గౌడ్, మహేష్‌గుప్తా పేరుపై ప్రత్యేకమైన సాంగ్, చిత్రీకరించి సిడిని త్రినేష్ గౌడ్, అతని అనుచరులు కలిసి మహేష్‌గుప్తాకు బహూకరించారు.

## సురేష్వర ఆలయంలో భక్తుల సందడి



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు రైలు బస్సు మార్గాన కాకుండా తమ తమ ప్రత్యేక వాహనాలు సుధీర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి ముందుగా పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నది ఒడ్డున గల సురేశ్వర ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి నేరుగా పయనమై ప్రత్యేక క్యూ లైన్ లో నిలబడి అక్షర శ్రీకర పూజలతో పాటు కుంకుమార్చన ప్రత్యేక పూజలు చిత్ర దర్శనాలు చేసుకున్నారు ఈ నేపథంలో బాసర గ్రామంలో నూతనంగా ఈ సంవత్సరం నిర్మించిన గత కొన్ని దశాబ్దాల కాలం నాటి పురాతన పాప హరేశ్వర ఆలయం నూతనంగా తీర్చిదిద్దడంతో అక్కడ భక్తుల సందడి భారీ సంఖ్యలో నెలకొంది చిరు దుకాణాలతో పాటు భక్తులు ముందస్తు శివలింగాన్ని ప్రత్యేక పూజలు చేపట్టారు అన్న ప్రసన్న పూజ తో పాటు బిల్వర్చన ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు ఈరోజు ఉపవాస దీక్షలు చేపట్టి కొందరు జాగరణ చేసి నేడు గురువారం గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షను విరమించి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగ వాతావరణం నెలకొల్పేలా అందరూ ఆనవాయితీగా వస్తున్న ఈ పండుగను ఆనంద ఉత్సవంతో జరుపుకుంటారు దీనితో బాసర గోదావరి నది సురేశ్వర ఆలయం తో పాటు గ్రామంలో గల పాప హరేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## బుర్ర మురళి గౌడ్ సహకారంతో నీటి సమస్య పరిష్కారం



**చట్టం న్యూస్ శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మంచినీటి బోరు గుంతలోనే పడిపోవడంతో విద్యార్థులతో పాటు స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ సమస్యను తన స్వశక్తితో పరిష్కరించాలనే ఉద్దేశంతో పిలుట్ల గ్రామానికి చెందిన యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ముందుకు వచ్చి తన సొంత డబ్బులు ఖర్చు చేసి గుంతలో పడ్డ బోరు మోటర్ ను వెలికి తీయించి అప్పటికప్పుడే తిరిగి బోరు మోటర్ ను బిగించి నీటి సమస్యను పరిష్కరించారు, ప్రస్తుతం అక్కడ ఎలాంటి సమస్య లేకుండా పోయింది దీంతో గ్రామస్తులు బుర్ర మురళి గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి, బెస్త కిష్టయ్య, కమటాల భాస్కర్, సతీష్‌గొల్ల, స్వామి, బాసంపల్లి నర్సింలు, గాండ్ల ఆంజనేయులు, గుర్రాల బాలేష్, బుర్ర లింగం, బుర్ర వినయ్, సంద్రక్ విష్ణు, బండారి శ్రీకాంత్, బవిన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన మిషన్ భగీరథ నీటి సమస్య

- పూలపల్లి గ్రామ పరిధిలో బోర్లు ఉన్న గ్రామానికి సరిపోని నీరు
- గత ఐదు రోజుల నుండి కొనసాగుతున్న నీటి సమస్య
- నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న ప్రత్యేక అధికారుల పరిపాలన..

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వేసవికాలం మొదలయ్యింది మిషన్ భగీరథ నీటి సమస్య కూడా మొదలయిందని వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ మండల పరిధిలో పూలపల్లి అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు రోజుల నుండి కొన్ని గ్రామపంచాయతీ పరిధిలో నీటి సమస్య ఉన్న ప్రత్యేక అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఐదు రోజుల నుండి నీటి కొరత ఏర్పడితే గ్రామ పరిధిలో ఉన్న బోరు ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించవలసింది పోయి నీటి సమస్య తీవ్రంగా ఏర్పడటంతో కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి పరచవలసిన అధికారులు ఆ గ్రామంలో కనీసం నీటి వసతి కూడా తీర్చలేని స్థితిలో ఆ గ్రామాలను నెట్టేయడం ఎంతవరకు సరి అయిందో అధికారులే ఆలోచించాలన్నారు. కుటుంబ జీవనంలో కొన్ని అవసరాలు లేకున్నా ఉండొచ్చు కానీ మంచినీటి సౌకర్యం లేకపోతే ఒక రోజు కూడా ఉండలేని స్థితిలో ఈ ఐదు రోజులు నీటి సమస్యను ఆయా గ్రామాలలో ఎదుర్కోవడం అంటే కత్తి మీద స్వాములగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో బోరు ఉన్న కానీ ఒక ప్రణాళిక లేక పోవడంతో అందిన కుటుంబాలకే నీరు అందుతూ కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలో ప్రత్యేక అధికారులు ఉన్నా కానీ ఆయా గ్రామాల వైపు కన్నెత్తి చూడక పోవడంతో గ్రామాలలోని సమస్యలు తీవ్రంగా ఏర్పడే అవకాశం ఉందన్నారు. వేసవికాలం మొదటిలోనే నీటి సమస్య ఏర్పడితే వచ్చే అసలైన వేసవికాలంలో నీటి కొరత ఎలా ఉంటదో ఊహించలేని స్థితిలో ఆయా గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత, సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి కొరత లేకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.




## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్..




**చట్టం బీర్కూర్ :** బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె పోలింగ్ బూతులను పరిశీలించి ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ బానుప్రకాష్, పంచాయతీ సెక్రెటరీ గంగారాం, అధికారులు ఉన్నారు.

## శివునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బోస్లే



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో గల శివాలయ ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివుడికీ ప్రత్యేక దర్శనం చేసుకున్న ముధో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ్ రావు పటేల్బుధవారం మహాశివరాత్రి శుభ సందర్భంగా భైంసా పట్టణంలోని సుద్దవగు దగ్గర మహా శివరాత్రి సందర్భంగా శివాలయాన్ని దర్శించుకున్న ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మరియు MLC ఇన్చార్జి భోస్లే నారాయణ్ రావు పటేల్ శివుడిని దర్శించుకున్న అనంతరం కుంటాల మండలం పూల గ్రామంలో శివుని కల్యాణోత్సవంలో భాగంగా పాల్గొని అదేవిధంగా నేరుగా ముధోల్ పట్టణంలోని గత 8 రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్త వేడుకలలో భాగంగా పురాతన ఆలయమైన పశుపశునాథ్ శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టి తమ మొక్కులను తీర్చుకొని అనంతరం అఖండ హరినామ సప్త వేడుకలు పాల్గొని మహారాజులకు సత్కారం చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ కు కమిటీ సభ్యులకు షాలో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆలయంలో మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు దీనిపై సానుకూలంగా స్పందించిన మాజీ శాసనసభ్యులు నారాయణ రావు పటేల్ దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు చేస్తామని దేవాలయానికి కావాల్సిన నిధులను రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేపిస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డా, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, దశరథ్, రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ఓం ప్రకాష్ అట్టల్, దేవిదాస్ తదితరులు గ్రామస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివాలయాలను దర్శించుకున్న పోచారం..



**చట్టం బీర్కూర్ :** బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలను బాన్సువాడ శాసనసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు ఆయన మొదట బీర్కూర్ మండల పరిధిలోని నారాయణపూర్ క్యాంప్ లో శివాలయాన్ని మరియు నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని సోమలింగాల దేవాలయాన్ని సందర్శించి సోమలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మహ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం సోమేశ్వర్ గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం జరిగింది, బాన్సువాడ నియోజక వర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శివరాత్రి అభిషేకాలు

- ఘనంగా నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు




**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అద్దాల మందిరం మహాశివునికి పంచామృత అభిషేకలు సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భక్తులకు శివనామ స్మరణతో ఉపవాస దీక్షలతో మహాశివుణ్ణి భక్తితో వేడుకుంటున్నట్లు తెలిపారు. శివుని అజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నారు. ప్రతి ఒక్కరూ ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పటించాలన్నారు. శివనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రాగింది.

## భోళ శంకరుని దర్శించుకున్న భక్త జనం

- వివిధ రాజకీయ పార్టీల నేతలు.
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..

**చట్టం న్యూస్ జహీరాబాద్ :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జహీరాబాద్ లోని శ్రీ కైలాసగిరి శివాలయం,శ్రీ కేతకీ సంగమేశ్వర,సిద్దేశ్వర స్వామిని, బోలా శంకరుని దర్శించుకోవడానికి భక్తులు బుధవారం నాడు ఉదయం నుండి బారులుతీరారు. జహీరాబాద్ ప్రాంత నలుమూలల వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శివుని దర్శించుకున్నారు. అదేవిధంగా కైలాసగిరి శివాలయంలో పరమేశ్వరునికి అభిషేకాలు రుద్రాభిషేకం పత్రిచే అలంకరించి భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులు వారి కోరికలు, మొక్కులు నెరవేర్చుకున్నారు. మహా శివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, ఆ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలు కమిటీ సభ్యులు అందరూ కలిసి వారికి సన్మానించడం జరిగింది. అంతేకాకుండా వివిధ రాజకీయ పార్టీల నేతలు, మరియు భక్తులు కుటుంబ సమేతంగా ఆ పరమ శివుని దర్శించుకోవడం జరిగింది.

## ఒక్క ఓటే కదా అనే నిర్లక్షం వద్దు



ఒక్క ఓటుతో గతంలో ఎన్నో ప్రభుత్వాలు కూలి పోయాయి.. మారి పోయాయి.
ఒక్క ఓటువ్యక్తి తల రాతనే కాదు దేశ భవిష్యత్తు ను మార్చేస్తుంది.
ఒక్క ఓటుతో ఒకటో కింగ్ జేమ్స్ గెలిచి ఇంగ్లాండ్ రాజయ్యాడు.
ఒక్క ఓటుతో జర్మనీ నియంత హిట్లర్ నాజీ పార్టీ కి అధ్యక్షుడు అయ్యాడు.
ఒక్క ఓటుతో భారత్ ప్రధాని వాజ్ పాయ్ ప్రభుత్వం కూలి పోయింది.
ఒక్క ఓటుతో జాన్ ఆడంస్, రూధర్ ఫర్డ్ అమెరికా అధ్యక్షులు అయ్యారు.
ఒక్క ఓటు అనే కదా అని నిర్లక్షం చేస్తే తప్పదు ముప్పు.
ఒక్కడినే కదా అని ఓటు వేయడం మనకు.
మీరు వేసే ఓటు దేశ ,రాష్ట్ర ముఖ చిత్రం ను మారుస్తుంది.
ఓటు వేయుట మన ధర్మం,కర్తవ్యం,జన్మ హక్కు.
ఓటు వేద్దాం ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేద్దాం.
పట్టభద్రులు ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకులు ఓటు హక్కును వినియోగించు కుని అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి
కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
ఫిబ్రవరి 27 న తెలంగాణ లో శాసన మండలికి ఎన్నికల సందర్భంగా

## సోమేశ్వరం ఆలయంలో ఎమ్మెల్యే పోచారం ప్రత్యేక పూజలు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మహాశివరాత్రి పవిత్ర దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లా బాద్ మండలం, దుర్కి శివారులోని సోమలింగాల దేవాలయాన్ని సందర్శించి సోమలింగేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు మహ శివరాత్రి , సోమేశ్వర్ గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయనతోపాటు రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండగ సందర్భంగా సోమలింగేశ్వర ఆలయం ప్రగణంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, మా శివుని ఎదురుగా ఉన్న కోనేరు లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివలింగానికి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు చుట్టుపక్కర గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు,

## విశ్వబ్రాహ్మణ జాతి అభివృద్ధి కోసం పాటుపడాలి

- ఆర్ఎస్ఎస్ ప్రముఖులు లింగన్న చారి



**చట్టం, భైంసా :** ప్రస్తుత సమయంలో వెనుకబడ్డ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ జాతీయ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆర్ఎస్ఎస్ ప్రముఖులు లింగన్న చారి బెజ్జంకి శ్రీనివాసులు అన్నారు బుధవారం రోజు ఇటీవల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ అమ్ముల సాగర్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పలు సూచనలు అందజేశారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మన జాతి అభివృద్ధి కోసం ఒకరికొకరు సాయ సహకారాలు అందించుకోవాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ

- కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సందర్శించారు. ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను పరిశీలించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల అధికారులు అంతా అందుకున్న పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరిచూసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు అన్నింటిని సరి చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, ఓటర్లకు సూచనలు తెలిపేలా పోస్టర్లను అతికించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందివ్వాలి అన్నారు. కాగా, జిల్లాలో 46 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఓటరు ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ లు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
27.02.2025


# కాలువ లోకి నీళ్ళు వదలిన ఎమ్మెల్యే హరీష్ రావు..



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం విఠలాపూర్ రంగాయ్ పల్లి గ్రామాల వద్ద కాలువ లోకి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నీళ్ళు వదిలారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ...కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న మూర్ఖులకు గలగలా పారే నీరే సాక్ష్యం. ఇప్పటికైనా కళ్ళ తెరవాలని కోరుతున్నా, హైదరాబాద్ లోనో లేక గాంధీ భవన్ లోనో కూర్చొని మాట్లాడటం కాదు, పల్లెల్లోకి వచ్చి గోదావరి జలాలను చూసి మేల్కోవాలి. బంగారం లాంటి పంటలు పండుతున్నాయి. సిద్దిపేట, యాదాద్రి, మెదక్ సహా తెలంగాణకు కాళేశ్వరం వరప్రదాయిని. కాళేశ్వరమే లేకుంటే పంటలు పండేవి కావు, బోరు బావుల్లో చుక్క నీరు ఉండేవి కావు. బంగారం లాంటి పంటలు పండుతున్నాయంటే కాళేశ్వరం వల్ల, కేసీఆర్ కృషి వల్లే అది సాధ్యమైంది. రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, అనంత గిరి ఇవన్నీ కాళేశ్వరంలో భాగం కావా?. కాళేశ్వరం కూలిందని దొంగ మాటలు ఎలా చెబుతున్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో నాలుగు ప్రాజెక్టులు కుప్ప కూలాయి. ఖమ్మం జిల్లాలో పెద్ద వాగు, నల్లగొండ జిల్లాలో సుంకిశాల, పాలమూరులో వట్టెం పంప్ హౌజ్, నిన్న గాక మొన్న ఎస్ ఎల్ బీ సీఅంత పెద్ద కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే రాజకీయం చేసారు. ఇప్పటికైనా బాగు చేయండి. పొలాలకు సాగు నీరు ఇవ్వండి. మూసీకి, గండిపేటకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఇస్తా అంటున్నావు. ఆ నీళ్ల గోదావరి నీళ్లు కాదా, కాళేశ్వరం నీళ్లు కావా. దోకేబాజ్ మాటలు ఇకనైనా బంద్ చేయి రేవంత్ రెడ్డి కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే బీఆర్ఎస్ తప్పు చేసింది అన్నవు మీ పాలనలో నాలుగు కుప్ప కూలినయి కదా. ఇదైతే దేవుని మహత్యం అట, ప్రకృతి వైపరీత్యం అట..మీకో నీతి, మాకో నీతా. ఒక్క పిల్లర్ కుంగితే లొల్లి పెట్టారు, మీరు అయితే మొత్తం కుప్ప కూలినయి. కాళేశ్వరం దండగ కాదు, పండుగ అని రైతులందరు చెబుతారు. పొలాల మధ్య నిలబడి మాట్లాడుతున్నా, ఈ నీళ్ళన్నీ కాళేశ్వరం వల్లే సాధ్యమైంది. కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అంతకు ముందు కరెంట్ లేదు, నీళ్లు లేదు,రెండు పంటలు పండుతున్నయి. అంటే కాళేశ్వరం వల్లే ఇప్పటికైనా మరమ్మతులు చేసి చిట్ట చివరి భూములకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు.

## పరమశివుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



చట్టం **సిద్దిపేట ప్రతినిధి :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా సిద్దిపేట కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలని ఆకాంక్షించారు.. స్వామి వారి దయతో , కెసిఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు.. ప్రజలందరి పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## ధ్యాన లింగేశ్వర స్వామి ఉత్సవాలు


- **మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా...**



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల కుప్కాల్ రోడ్డు సమీపంలో గల శ్రీ ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయంలోని, మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పండితులు అమర్నాథ్ మాట్లాడుతూ, ప్రతి, సంవత్సరం, ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి, పర్వదినాన, పూజలు, ఘనంగా నిర్వహిస్తామని, తెలిపారు. రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, యజ్ఞ హోమాలు, పుష్పాభిషేకం, మంత్రభిషేకం, నిర్వహిస్తామని తెలిపారు. మరియు వచ్చిన భక్తులకు, పూజలు అర్చనలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో, పతాని ప్రవీణ్, పతాని లింబాద్రి, యోగేశ్వర నరేష్, మారి పెద్ది గంగాధర్, బాయి హనుమంతు, మరిపెద్ది లింగం, చట్టం టీవీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివ రాత్రి ఆధ్యాత్మిక జాగృత రాత్రి

- **ప్రఖ్యాత చితకారులు రుస్తుం...**



చట్టం సిద్దిపేట ప్రతినిధి : తెలంగాణ అస్తిత్వం హాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ లో మంగళవారం 'శివోహం' క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించి, అందరికి మహాశిరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిరి, పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని మహాశివరాత్రి నాడు ఓం నమః శివాయ పంచాక్షరి జప నాదంతో అనుకున్నవి నెరవేరాలని కోరుకుంటూ, అభద్రతా భావాలను అధిగమిస్తూ, ఆధ్యాత్మిక భక్తి భావనలో పునీతులై భక్తులు ప్రతి జీవిలో శివశక్తి, సర్వేశ్వర విశ్వేశ్వర ఈశ్వర తత్వాన్ని దర్శించుకొని సోదర భావం, సహజీవనం, ఐకమత్యంతో మెదులుతారు. తద్వారా సమాజం వాసుధైక కుటుంభంగా ప్రపంచ నలుమూలలు యుద్ధాలు కరువు కాఆటకాలు నిరుద్యోగ సమస్యలు సమసిపోయి సకలజనులు సోదరభావం ఎదుటివారి భావాలు గౌరవిస్తూ సుఖసంతోషాలతో శాంతిభద్రతలతో కష్ట సుఖాల్లో ఐక్యంగా ఉండాలని, తెలంగాణలో భక్తి పారవశ్యం ఆధ్యాత్మిక ఆర్థిక వనరుల సంక్షేమాలు అందరికి అందుతున్న తీరు భారతదేశానికి ఆదర్శం కావాలని దేశభక్తులు సేవాతత్పరులు, శాంతికాముకులు, సజ్జనులు భిన్నత్వంలో ఏకత్వం ఐక్యతను కోరుకుంటున్నారని మానవతా చిత్రకారులు రుస్తుం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరుప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, ఎండి సాధిక్ తదితరులు పాల్గొని మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థుల గెలుపు ఖాయం




- **బిజెపి జిల్లా నేత తొడుపునూరి వెంకటేశం**

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :**బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయమని బిజెపి జిల్లా నేత తొడుపునూరి వెంకటేశం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి చెందడం ఖాయమనేది మొన్న సిఎం వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. బీజేపీ ఎంఎల్ సి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు ఖాయమైందని, మెజార్టీ పై దృష్టిసారించామన్నారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో గెలిచిన నాయకులు ఓటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభంజనం నడుస్తుందని, రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లో బిజెపి దే విజయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పడకేసిందని, హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందరన్నారు. ఇగ బీ ఆర్ ఎస్ పూర్తిగా కనబరుగు కావడం ఖాయమన్నారు. మోడీ పాలన లో దేశ ప్రజలు సంతృప్తి తో ఉన్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్ పేద, రైతులు, మహిళలు, కుల వృత్తులు ఇలా అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉందన్నారు. ఎన్నిక ఏదైన విజయం బిజెపి దే అన్నారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని అన్నారు.

## సిద్దిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లి విరియాలి..

- **సమన్వయం తో ఉత్సవాలను నిర్వహించాలి...**
- **స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం ప్రకటించిన హరీష్ రావు..**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ ఆలయం ఎంతో ప్రాచస్త్యం కలిగి ఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు.. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదేవిదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు.. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి చె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు.. అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు. నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మ వెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు.. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యత లు తీసుకోని చేయాలని చెప్పారు.. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు.. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు.

## కొల్చారంలో నీటి తిప్పలు

- **ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు**



**చట్టం కొల్చారం :**మండల కేంద్రమైన కొల్చారంలో 9వ వార్డులో గత ఆరు నెలల నుండి తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి ఆరు నెలలుగా సమీప గ్రామ ప్రజలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలు వార్తలు వచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదు ఈ విషయం ఎంపీడీవో కృష్ణవేణి. దృష్టికి తీసుకుపోయిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. బోరుబావి ఉన్న సింగల్ ఫేస్ మోటర్ మార్చడానికి పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా తొమ్మిదవ వార్డు ప్రజలు ఇబ్బంది అవుతున్నారు. స్థానికంగా ఉండకుండా పంచాయతీ కార్యదర్శి సిద్దిపేట నుండి వారానికి ఒకసారి 15 రోజులకు రెండుసార్లు వస్తూపోతూ తన విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఎండాకాలం సమీపిస్తున్న రోజుల్లో త్రాగునీరు ఇంట్లో వివిధ అవసరాల నిమిత్తం వాడుకోవడానికి సమీపంలో నీరు లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి. 200 కుటుంబాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లా కలెక్టర్కు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉదయమే నుండి శివ భక్తులు భారీ ఎత్తున ఆలయానికి చేరుకొని అభిషేకాలు ప్రత్యేక అర్చనలు శివారాధనలు ప్రత్యేక కోరికలు కోరుకుని నెరవేర్చే ఆలయంగా ఈ గన్నారం శివాలయానికి ప్రత్యేకత ఉందని ఆలయ ప్రధాన అర్చకులు కందాల గోపాల చార్యులు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో చుట్టుపక్కల నలుమూలల నుండి భారీ ఎత్తున ఉదయం భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. గత 51 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున మూడు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ముందుగా గణపతి యజ్ఞ పూజలు రెండవ రోజైన నేడు శివరాత్రి శివాభిషేకాలు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి గన్నారం నలుమూలల నుండి కాకుండా గ్రామాల ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకుని పునీతులు అవుతారు అలాగే ఆలయంలోని కోడె ఆవులకు ప్రత్యేక ఆకర్షణగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు గ్రామ ప్రజలు గ్రామస్తులు అందరూ కలిసి కార్యక్రమం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు రేపు ఉపవాస దీక్షను శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరుగుతుందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి తరలింపు

- **నేడే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్**

చట్టం న్యూస్ జహీరాబాద్: జహీరాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిదిలో 7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. పట్టభద్రులకు 6 పోలింగ్ కేంద్రాలు, ఉ పాధ్యాయుల ఓటింగ్ కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రైని కలెక్టర్ మనోజ్, ఆర్డీఓ రాంరెడ్డి తెలిపారు. జహీరాబాద్ డివిజన్ వరిదిలో మొత్తం 4544 పట్టభద్రులు, 509 మంది ఉ పాధ్యాయలు తమ ఓటును వినియోగించుకోనున్నారు.నేడు జరగబోయే ఎన్నికకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అప్పగించారు. బస్సులను ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్డీఓ రాంరెడ్డిలు జెండా ఊపి పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగింది , అదేవిధంగా ఎన్నికలకు సమగ్ర ఏర్పాట్లు చేయడం జరిగిందని, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎస్ఐ కాశినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివరాత్రి పండుగ వేడుకలు

- **ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్**



**చట్టం, భైంసా :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భైంసా పట్టణంలోని సిద్దార్థ్ నగర్ లోని చెరువు కట్ట పై శ్రీ ఓంకారేశ్వర ఆలయం కిసాన్ గల్లీలో మహాదేవ్ మందిరం మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొని పరమ శివుణ్ణి దర్శించుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు చేపట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. అదేవిధంగా కుంటల మండలం ఓల గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని పరమేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి వేద పండితుల వేద మంత్రాల మధ్య మంగళహారతి తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు వీరికి కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ గజ్జరాం మండల సీనియర్ నాయకులు వెంకట్రావు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారికి ఆలయ పూజరులు వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలు మహాదేవుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3న ఫలితాలు...

- **ఓట్ల తొలగింపు పై చర్యలేవి..**
- **జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం..**




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**కరీంనగర్ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తొలిసారి పట్టభద్రుల ఓట్ల కోసం తాయిలాల పంపిణీ జరిగింది. టికెట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసిన అభ్యర్థులు గెలుపు కోసం అదే స్థాయిలో డబ్బులు వెచ్చించడం గమనార్హం. పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు బీజేపీ తరపున కేంద్ర మంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ నాయకులు ప్రచారం చేశారు. టీచర్ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలో నిలిచిన కోటీశ్వరులు కూడా డబ్బులు ఖర్చు చేయడంలో వెనుకడుగు వేయలేదు. ప్రచారం జోరుగా సాగినా తాయిలాల పంపణీ మాత్రం ఓటర్లకు చేరకుండానే మధ్యలోనే మాయం చేశారని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల కోసం అభ్యర్థులు చేసిన ఖర్చు విషయంలో ఇప్పటి వరకు కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు కాకపోవడమే విశేషం. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓట్ల తొలగింపు పై జిల్లా కలెక్టర్కు కొంతమంది అధ్యాపకులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## మహిళా గురుకుల హాస్టల్ విద్యార్థుల ధర్నా




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వేములవాడ రోడ్డులోగల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల హాస్టల్ బిఎస్సి అగ్రికల్చర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డుపైన ధర్నా, రాస్తారోకో చేపట్టారు.ఈ మహిళా గురుకుల హాస్టల్ లో 50 మంది విద్యార్థులు ఉండగా 10 సబ్జెక్టులకు లెక్చరర్స్ ఏడుగురు మాత్రమే ఉన్నారని మిగతా ముగ్గురిని తక్షణమే నియమించాలని తమకు కావలసిన సబ్జెక్ట్ మెటీరియల్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో బాత్రూమ్స్, టాయిలెట్స్ కు సరైన తలుపులు లేకుండా ఉన్నాయని వాటిని తక్షణమే మరమ్మతు చేయాలని రాత్రివేళ వాచ్మెన్ అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్సి అగ్రికల్చర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు రాస్తారోకోతో రోడ్డుపై వాహనాల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ప్రిన్సిపాల్ శ్రీలత విద్యార్థుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా, రాస్తారోకోను విరమింప చేశారు.

## గర్భిణీ మహిళకు రక్తదానంమా సొసైటీ కార్యదర్శి అల్మాస్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సంఘం ఆధ్వర్యంలో పర్వీన్ అనే గర్భిణీ మహిళకు రక్తం అవసరం కాగా మా సొసైటీ కి సమాచారం అందించగా వెంటనే మా సొసైటీ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ముసద్దిక్ చోటు ను పిలిపించి ఏ A+ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది.
సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. రక్తదానం కోసం తొందరగా స్పందించాలని ఒక ప్రాణాన్ని కాపాడడానికి ముందుకు రావాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అల్మాస్, మౌలా, సోహెల్, ఫాజిహాశ్మీ, సాజిద్, తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు ఉపవాసాలు



**చట్టం కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారం రంగంపేట వరిగుంతం చిన్నగనాపూర్ పైతర తదితర గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివాలయాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన వీరభద్ర భద్రకాళి రుక్మిణి విఠలేశ్వర విఘ్నేశ్వర శ్రీ ఆంజనేయస్వామి సంహిత ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చనతో ప్రారంభమై సాయంకాలం ఆలే ఆవరణలో వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఉత్సవాలకు మరింత సహకారం


- **మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త**



**చట్టం న్యూస్ శివ్వంపేట :**గ్రామాలలో నిర్వహించే గ్రామ దేవతల ఉత్సవాలకు, జాతర మహోత్సవాలకు మరింత సహకారం అందజేస్తానని జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు.మండల కేంద్రమైన శివ్వంపేట దుర్గమ్మ దేవాలయం వద్ద స్వర్గీయ పబ్బ అంజయ్య, రామమ్మ జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్త,స్వరూప దంపతుల సహకారంతో పబ్బ మహేష్ గుప్త ఒక లక్ష రూపాయలతో తన స్వంతగా భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ ను నిర్మింపజేసి బుధవారం తన చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని, అమ్మవారి దయతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచులు బిస్కుంద అంజయ్య, బాసంపల్లి రామగౌడ్, పద్మ వెంకటేష్, నాయకులు వంజరి కొండల్, లస్కర్ నర్సిములు, ముయ్యడి సింహం, ముద్దగల్ల శ్రీనివాస్, పంబళ్ల సంతోష్, బాసంపల్లి కృష్ణగౌడ్, ముద్దగల్ల రాజు, దేవనబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక


# కోరిన కోరికలు తీర్చేతల్లి ఏడుపాయల దుర్గమ్మ



**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలురాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు. భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారనివివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు.

ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ లో బుధవారం మహాశివరాత్రి పర్వదిన శుభసందర్భంగా శ్రీ కేతకీ సంగమేశ్వర, కైలాసగిరి శివాలయం, అదేవిధంగా సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ యంపి బిజెపి నాయకులు బిబి పాటిల్ స్వామి వారిని దర్శించుకుని భక్తులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారందరూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు బిబి పాటిల్ ని సన్మానించడం జరిగింది.వారితో పాటు జిల్లా నాయకులు మల్లికార్జున్ పాటిల్, అరుణ్ , అదేవిధంగా బిజెపి పట్టణం అధ్యక్షులు పూల సంతోష్, రమేష్ రెడ్డి, నరేష్ పాటిల్, నిఖిల్ యాదవ్, చందు, సంతోష్ పాలికంర్, తదితరులు ఉన్నారు

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు చేసిన మేడపాటి



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బోధన్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మేడ పార్టీ ప్రకాష్ రెడ్డి ఆలయంలో కోడెదూడలను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మేడే పార్టీ ప్రకాష్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ద్యగ సరీన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్లను తనిఖీ

- ఆర్డిఓ జయచంద్ర రెడ్డి




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్లను పరిశీలించిన ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి. రేపు జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ సజావుగా సాగే విధంగా ఎన్నికల అధికారులకు సహకరించాలని ఓటర్లకు తెలిపారు. మాసాయిపేట స్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ఓట్లు వేయడం జరుగుతుందని రెండు బూతులను పర్యవేక్షించడం జరిగిందని మెదక్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ఎన్నికల అధికారులు తనిఖీలు చేపట్టి ఎలాంటి సమస్యలు ఓటర్లకు అన్ని అవసరతలు ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దన్ సింగ్ నాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యం అన్న ఇకలేరు...

- బాల్యం నుంచి ఇప్పటివరకు ప్రయాణం వారితోనే సోదర స్నేహం....
- వారితో సోదర స్నేహం మర్చిపోలేనిది...
- చిన్ననాటి సాయి కృప పాఠశాల స్నేహితులు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలో నాసర్ పూర లోని సాయి కృప పాఠశాలలో చదువుకున్న రోజుల్లో సత్య అన్న తో ఏర్పడిన సోదర స్నేహం.. మహాశివరాత్రి పర్వదినాన సత్యం అన్న గుండెపోటుతో చనిపోవడం విషాదం నింపేసింది.. చిన్నప్పుడు పాఠశాలలో చదువుకున్నప్పుడుప్రేమ,తోబుట్టువుల మధ్య ప్రేమకు సమానం..అంతకంటే ఎక్కువ అని భావించేది. అందులో బాల్య స్నేహం గురించి చెప్పనక్కర్లేదు. బాల్యస్నేహం గొప్పతనం గురించి కథలు, సినిమాలు చాలానే ఉన్నాయి. అయితే బాల్య స్నేహం కొనసాగింపు వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు.. అవేంటో స్నేహితుల దినోత్సవం సందర్భంగా తెలుస్తుంది. ఫ్రెండ్స్ అనగానే వెంటనే మనకి గుర్తుకు వచ్చేది స్కూల్ ఫ్రెండ్స్.. స్కూల్ స్నేహాలు ఎన్నిటికీ విడిపోని బంధాలుగా ఉంటాయి. అందులో బాల్యస్నేహాలు ఇంకా విలువైనవి. బాల్యస్నేహాలు కొనసాగించడం వల్ల అనేక మానసిక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.. మహాశివరాత్రి పర్వదినం రోజున చిన్ననాటి సోదర స్నేహం చాలా విషాదం.. మా నుంచి దూరమైన సత్యం అన్నకు ఆత్మశాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నా... చిన్ననాటి సాయి కృప పాఠశాల స్నేహితులు...

## ఘనంగా నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్

- బ్లాక్ ఆఫీస్ చేజర్స్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వాహణ



**చట్టం, హయత్ నగర్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లో నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ చేజర్స్ ఆధ్వర్యంలో హయత్ నగర్ బస్టాండ్ వెనుక గల బ్లాక్ ఆఫీస్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, నుపురా ఎంటర్ప్రైజెస్ అధినేత సత్యం, వివేరా హాస్పిటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, వివేరా హాస్పిటల్ జనరల్ మేనేజర్ నక్క రంజిత్ గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంటరీ బిజెపి జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ సాగర్, ఐఏఎస్ అకాడమీ నిర్వాహకుడు జగత్, పి జె వై రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, హయత్ నగర్ శ్రీ జ్ఞానచైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యం స్పాన్సర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అఖిల్ యాదవ్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఈ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్లో 50 టీములు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద.. 15 వేల రూపాయల నగదు, రన్నర్ అప్ కు 8000 రూపాయల నగదుతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఆఫీస్ చేజర్స్ నిర్వాహకులు అఖిల్ యాదవ్, విజయ్, శ్రావణ్, భగత్, రక్షిత్,కిషోర్, తిరుమలేష్, నిఖిల్ యాదవ్ ,హరికృష్ణ, సాయి యాదవ్, పనిష్ యాదవ్, శ్రీనివాస్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనం అప్పు తీర్చలేక ఆత్మహత్య



**చట్టం గూడూరు :** అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లా పురం గ్రామంలో చోటు చేసుకుంది గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన ప్రకారం కొల్లాపురం గ్రామానికి చెందిన పిట్టల వీరన్న (40) చాపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు ఈ క్రమంలో ఓ ట్రాలీ ఆటో ను ఫైనాన్స్ లో తీసుకొని నడిపిస్తున్న క్రమంలో అది సరిగా నడవకపోవడంతో దాని ఫైనాన్స్ కిస్తీలు కట్టడానికి ఇబ్బంది ఏర్పడింది దాంతో అప్పుల బాధ తట్టుకోలేక క్షణికాఆవేశంలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించాడు అధి గమనించి చుట్టు పక్కల ఉన్న రైతులు వైద్యం కోసం ఏరియా ఆసుపత్రి మహబూబాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిరిధర్ రెడ్డి తెలిపారు

## సిద్ధిరామేశ్వర స్వామి ఆలయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** ముత్తాయి కోట సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు బుధవారం నాడు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసినట్టు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్వే క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమూగాయని తెలిపారు ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయం పురాతన ఆలయంగా ప్రజలు స్వామి వారిని కొలుచుకుంటారని అన్నారు మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు శివాలయానికి పోటిస్తారని తెలిపారు అదనం కలెక్టర్ నగేష్కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- ఎమ్మెల్సీ పోలింగ్ 8 గంటలే
- 15 జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు ఏర్పాట్లు
- .పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 499.. టీచర్లకు 274 ..



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గల పోలింగ్ గురువారం జరగనుంది. ఉదయం 8 నుంచి సాయంత్రం సాయంత్రం 4గంటల వరకు 8గంటల పాటు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. పట్టభద్రుల నియోకజకవర్గంలో 56 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులతోపాటు స్వతంత్రులు పోటీలో నిలువగా బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థితోపాటు పీఆర్టీయూ, ఎస్టీయూ, టీపీటీఎఫ్, పీఆర్టీయూ తెలంగాణ తరపున అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుంచి ప్రచారాన్ని నిషేధించారు. అయితే సైలెంట్ ప్రచారం మాత్రం కొనసాగుతోంది. నాలుగు పాత జిల్లాల పరిధిలో ఎన్నికల కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. పట్టభద్రుల నియోజకవర్గంలో 3,55,159 మంది ఓటర్ల కోసం 499, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం పరిది లో 27,088 మంది ఓటర్ల తా నెం 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.పోలింగ్ సిబ్బందికి బుధవారం సామగ్రిని అందజేసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు రవాణా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సకల వసతులు కల్పించారు. అలాగే గురువారం పోలింగ్ ముగిసిన వెంటనే ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు చేరేలా ఏర్పాట్లు చేశారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న షబ్బీర్ అలీ..



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే భాగ్యాన్ని స్వామివారు తనకు కల్పించారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా రామారెడ్డి మండలం మద్దికుంట లోని బుగ్గ రామలింగేశ్వర ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.




**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి ::** ఈరోజు ఐడిఓసి కార్యాలయంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ఓటర్లు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందనిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తగు సిబ్బందికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు తూప్రాన్ జయచంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఇఓ రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా పండ్లు పంపిణీ



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మానవ సేవే మాధవ సేవ అని మనుషులకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు మిక్కిలి సంతోషంగా ఉందని తూప్రాన్ షిరిడీ సాయిబాబా ఆలయ చైర్మన్ లయన్ డాక్టర్ ఎవి స్వామి అన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పేద శివభక్తులకు తూప్రాన్ షిర్డీ సాయిబాబా ఆలయ చైర్మన్ లయన్ డాక్టర్ ఎవి స్వామి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కైలాసగిరి పైనుంచి లోక కళ్యాణం కోసం శివుడు ఈ రోజు శివ తాండవం చేసి పృథ్వి పై ఉన్న సమస్త మానవాళికి ఆనందం నింపిన శివుడు లింగ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చి ముక్తి ప్రసాదించాడని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని ఈ ప్రాంత రైతులు, కూలీలు, ప్రజలంతా సుఖ శాంతులతో కలకాలం జీవించి పరస్పరం సహకరించుకోవాలని కోరారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ ఈ పరమ పవిత్రమైన శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివుని అనుగ్రహం కోసం ఉపవాస దీక్షలు చేస్తున్న భక్తులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేసి ఉదారత చాటిన గొప్ప నాయకుడు అని లయన్ డాక్టర్ ఎవి స్వామి నీ శివ భక్తులు నిండుమనసుతో దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువ లాయర్, ఆలయ పూజారి, భక్తులు పాల్గొన్నారు.

## చింతలపల్లి శివాలయంలో ఎమ్మెల్యే సత్యనారాయణ



**చట్టం :శంకరపట్నం :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలోని పలు మండలాల్లో శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలోని శివాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎమ్మెల్యేతో పాటు టిపిసిసి సభ్యుడు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు శ్రీనివాస్,మొలంగూరి సదానందం, ఓదెలు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న బోస్లే మోహన్రావు పటేల్ కుటుంబం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ప్రజా ట్రస్ట్ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రావు పటేల్ కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు అంతకుముందు వీరికి వీఐపీ దర్శనంలో అక్కడ కమిటీ సభ్యులు ప్రత్యేక దర్శనానికి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం అనంతరం లడ్డు తీర్థ ప్రసాదాలను అందించగా వేద పండితులు వేదమంత్రాల మధ్య మా మంగళహారతి నిచ్చి ఆశీర్వచనం అందించారు దీనితో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభసందర్భంగా కుటుంబ సమేతంగా శివాలయాలు పలు ఆలయలను దర్శించు కోవడం జరిగిందని మోహన్ రావు పటేల్ పేర్కొన్నాడు దీనితో ప్రగాఢ మానవజాతికి పశుపక్షి తరంగాలు కష్టపడే రైతులు అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD,
RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com